
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

రాజన్న సిరిసిల్ల

5★★★ జిల్లా వార్తలు

మంగళవారం 2 జూలై 2024



వైద్యవృత్తి ఎంతో ఉన్నతమైనది : డీఎంహెచ్‌వో 8లో..

4న సిరిసిల్లలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సభ 8లో..



అందని హామీ

- రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు అంగన్‌వాడీలు దూరం
- జిల్లాలో 122 మంది టీచర్లు, ఆయాల పదవీ విరమణ
- ఉత్తర్వులు జారీ చేసిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ
- ఆందోళనలకు సిద్ధమైన యూనియన్‌లు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

అంగన్‌వాడీలు తమ డిమాండ్ల సాధన కోసం అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాల నుంచి వారికి హామీ లభించడం లేదు. ఏళ్ల తరబడి గౌరవ వేతనంపై ఆధారపడి పౌష్టికాహార కేంద్రాల్లో సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు తమకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరుతూ వస్తున్నారు. సమ్మెలు, ఆందోళనలు చేపట్టిన క్రమంలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం జీవో పదిని జారీ చేస్తూ పదవీ విరమణ పొందే టీచర్‌కు రూ.లక్ష, సహాయ కురాలకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించే విధంగా ప్యాకేజీ ప్రకటించారు. దీనిపై అంగన్‌వాటీ టీచర్లు యూనియన్ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్యాకేజీలో సవరణలు చేస్తామని గత ప్రభుత్వం హామీ ఇవ్వడంతో ఆందోళనలు ముగించారు. కొత్త ప్రభుత్వం ప్యాకేజీపై ఎలాంటి సవరణలు చేయలేదు. ఈ సంవత్సరం ఏప్రిల్ 30 నాటికి 65 సంవత్సరాలు నిండిన వారిని విధుల్లోంచి తొల గిస్తూ రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ సంయుక్త డైరెక్టర్ మోమో విడుదల చేశారు. జూలై 1 నుంచి విధుల్లోకి రావద్దని మోమో నెంబర్ 1334 జారీచేశారు. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో 122 మంది విధులకు దూరమయ్యారు. ఇందులో అంగన్‌వాడీ టీచర్లు 27 మంది, హెల్పర్లు 95 మంది ఉన్నారు. సిరిసిల్ల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 25 మంది టీచర్లు, 64 మంది హెల్పర్లు, వేములవాడ ప్రాజెక్ట్ పరిధిలో ఇద్దరు టీచర్లు, 31 మంది హెల్పర్లు ఉన్నారు. 65 ఏళ్ల నిండిన వారిని తొలగించడంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల యాప్ ఎన్‌హెచ్‌టీఎస్, ఈఎంఎస్ నుంచి కూడా తొల గించాలనే ఆదేశాలు వచ్చాయి. దీనిపై అంగన్‌వాడీ టీచర్లలో తీవ్ర నిరాశ ఏర్పడింది. ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న అంగన్ వాడీ టీచర్లు రూ.13,650, హెల్పర్లకు రూ.6,700 మాత్రమే చెల్లిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.1300 పెంచినా రాష్ట్ర ప్రభుత్వం వీరికి కలిపి చెల్లించడం లేదు. అంగన్‌వాడీ టీచర్లు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, పద వీ విరమణ ప్యాకేజీ టీచర్లకు రూ. 10 లక్షలు, హెల్పర్లకు రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమ్మె సమయంలో టీచ ర్‌కు రూ. 2 లక్షలు, హెల్పర్లకు రూ లక్ష ఇస్తా మని హామీ ఇచ్చింది. వాటిని కూడా అమల్లోకి తేకుండానే ప్రభుత్వం మోమో జారీ చేసింది. ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఈఎస్ఐ, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పిం చాలని గతంలో 24 రోజుల పాటు సమ్మె కూడా చేశారు. మళ్లీ పదవీ విరమణ ప్యాకేజీ సవరణ కోసం ఆందోళనలకు సిద్ధమవుతున్నారు.

● ప్రీస్కూల్ విద్యకు ఇబ్బందులు

అంగన్‌వాడీ కేంద్రాల్లోని టీచర్లకు ప్రీస్కూల్ విద్య బోధనకు సం బంధించి శిక్షణ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. ఇదే క్రమంలో 65 సంవత్సరాలు నిండిన వారిని పదవీ విరమణ చేస్తూ విధులకు రావద్దని ప్రభుత్వం మోమో జారీ చేసింది. దీంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో 587 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా 122 మంది విధులకు దూరం కావాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ప్రీ స్కూల్ నిర్వహణ ఇబ్బందికరంగా మారే అవకాశాలు ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసి ప్రీ స్కూల్‌గా మార్చే క్రమంలో అంగన్‌వాడీ టీచర్లకు విద్యాబోధన మెళకు వలపై శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు. ఇందుకోసం సూపర్‌వైజర్లకు ఇప్పటికే మాస్టర్ ట్రెయినర్లుగా శిక్షణ అందించారు. వారు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అంగన్‌వాడీ ప్రాజెక్ట్‌ల పరిధిలో సెక్టార్‌ల వారీగా శిక్షణను ఇస్తున్నారు. నాలుగు బ్యాచ్‌లుగా ఈ నెల 7వ తేదీ వరకు శిక్షణ కార్యక్ర మాలను పూర్తి చేయనున్నారు. ప్రీస్కూల్ శిక్షణ కొనసాగు తుండగానే 122 మందికి పదవీ విరమణ కల్పిస్తూ మోమో జారీ కావడంతో ప్రీస్కూల్ అమలుపై ప్రభావం చూపుతుందని అంగన్‌వాడీ టీచర్లు భావి స్తున్నారు. జిల్లాలో 587 అంగన్‌వాడీ కేంద్రాల్లో 17,138 మంది బాల బాలికలు ఉన్నారు. వీరికి యూనిఫాంలు, పుస్తకాలు అందించి బోధన అందించనున్నారు. ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 6 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు బాలామృతం, టేక్‌హోం రేషన్ ద్వారా 16 గుడ్లు అందిస్తున్నారు. 4,133 మంది గర్భిణీలు, 2646 మంది బాలింతలు, 3 నుంచి 6 సంవత్సరాలు 15,195మందికి ఒకపూట సంపూర్ణ భోజనం గుడ్లు, పాలు అందిస్తున్నారు. జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 40 వేల మంది లాభోక్తులు సేవలు అందుకుంటున్నారు.



పదవీ విరమణ ప్యాకేజీ అందించాలి

- ఎదురుగట్ల మమత, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్

65 సంవత్సరాలు నిండిన టీచర్లు, అయాలను జూలై 1 నుంచి విధుల్లోకి రావద్దని చెప్పి వెళ్లిపోమన్నారు. పదవీ విరమణ ప్యాకేజీ ముందుగా పెంచిన తరువాతే అదేశాలు అమలు చేయాలి. గత ప్రభు త్వం సమ్మె సమయంలో పదవీ విరమణ టీచరుకు రూ 2 లక్షలు, హెల్పా ర్‌కు రూ లక్ష ఇస్తామని హామీ ఇచ్చారు. హామీ నిలబెట్టుకోవాలి. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలు చేపడుతాం.



ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలు

- కడారి రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల పదవీ విరమణ ప్యాకేజీపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పదవీ విరమణ పొందే టీచర్లకు రూ. 2లక్షలు, హెల్పర్లకు రూ. లక్ష ఇవ్వాలని కోరాం.

తంగళ్లపల్లి హెడ్‌కానిస్టేబుల్ సస్పెన్షన్

సిరిసిల్ల క్రైం, జూలై 1: జిల్లాలోని తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సాంబశివరావును సస్పెండ్‌చేస్తూ మల్టీ జోన్ -1 ఇన్‌చార్జి ఐజి సుధీర్‌బాబు సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. రెండు రోజుల క్రితం హెడ్‌కానిస్టేబుల్ డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడంతో ఎస్పీ అఖిల్ మహాజన్ దర్యాప్తు చేసి ఐజీకి నివేదిక సమర్పించారు. నివేదిక ఆధారంగా అతన్ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మీసేవ కేంద్రాలకు సహకారం అందించాలి

ఇల్లంతకుంట, జూలై 1: అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న మీసేవ కేంద్రాలకు ప్రభుత్వం సహకారం అందించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు అమర్ ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం కొత్తగా స్త్రీశక్తి పేరుతో మహిళా సంఘాలకు మీసేవా కేంద్రాలు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇబ్బందులతో నడిపించిన మీసేవా కేంద్రాలకు సైతం ఆర్థిక సహాయం అందించాలని పేర్కొన్నారు.

చిన్నారుల ఎదుగుదలను పర్యవేక్షించాలి

● సీడీపీవో అలేఖ్య పటేల్

ముస్తాబాద్, జూలై 1: చిన్నారుల ఎదుగుదలను పర్యవేక్షించాలని అంగన్‌వాడీ సీడీపీవో అలేఖ్య పటేల్ పేర్కొన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు, మోర్రాయిపల్లె తదితర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బరువు తక్కువగా ఉన్న పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. చిన్నారుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. క్రమం తప్పకుండా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. చిన్నారులు, గర్భిణీల విషయంలో అశ్రద్ధ చేయవద్దని సూచించారు. సూచనలను పాటించాలని కోరారు. పాలు గుడ్లును తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ అరవింద, అంగనివాడీ టీచర్‌లు స్రవంతి, అనురాధ, పద్మ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ మానస

తంగళ్లపల్లి, జులై 1: తంగళ్లపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి పనులకు ఎంపీపీ పడిగెల మానస రాజు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లడుతూ సుమారు రూ4.60లక్షల నిధులతో అదనపు తరగతి గదితో పాటు డయాస్ నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోడి అంతయ్య, పాఠశాల హెచ్‌ఎం శంకర్ నారయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు గిఫ్ట్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల టౌన్, జూలై 1: టీఎస్ఆర్టీసీ సిరిసిల్ల డిపో నుంచి వరంగల్ - కరీంనగర్ నాన్‌స్టాప్‌లో ప్రయాణించే మహిళల కోసం ప్రవేశ పెట్టిన గిఫ్ట్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలని సోమవారం టీఎస్ఆర్టీసీ సిరిసిల్ల డిపో మేనేజర్ మనోహర్ కోరారు. సిరిసిల్ల - వరంగల్, సిరిసిల్ల - కరీంనగర్ నాన్ స్టాప్ రూట్ నుంచి ప్రతిరోజు 12 బస్సు సర్వీసులను నడిపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ రూట్‌లో ప్రయాణించే మహిళలకు మాత్రమే ఈ గిఫ్ట్ స్కీం వర్తిస్తుందని తెలిపారు. సిరిసిల్ల డిపోకు చెందిన బస్సు సర్వీసులలో ప్రయాణించే మహిళలు వారి బస్సు టికెట్ వెనకాల పేరు, ఊరు సెల్ నెంబర్ రాసి బస్సు డ్రైవర్ వెనకాల ఉన్న బాక్స్‌లో వేయాలని పేర్కొన్నారు. ప్రతినెల 1వ తేదీ 17వ తేదీన డ్రా తీయడం జరుగుతుందని తెలిపారు. డ్రాలో పేరు వచ్చిన ప్రయాణికులకు రూ. 1000 విలువ చేసే గిఫ్ట్ ఇవ్వబడుతుందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్‌జీటీలకు పదోన్నతుల్లో అన్యాయం



దమ్మన్నపేటలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

గంభీరావుపేట, జులై 1: సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతుల్లో, బదిలీలల్లో అన్యాయం జరిగిందని టీఆర్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ పేర్కొన్నారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతుల్లో, బదిలీల్లో జరుగుతున్న అన్యాయాలకు తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మెరకు గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పదోన్నతుల్లో సీనియర్ ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని టీఆర్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ వెల్లడించారు. ఇప్పుడు బదిలీల్లో కూడా అన్ని పాఠశాలల ఖాళీలను చూపించకుండా వారికి అన్యాయం చేస్తున్నారని అన్నారు. బదిలీల పేరుతో అంతర్గత రేషనలైజేషన్ చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజు, కొమురయ్య, నారాయణ, కవిత, విజయశ్రీ తదితరులు ఉన్నారు.

వేములవాడ ఏఎస్పీగా శేషాద్రినిరెడ్డి



శేషాద్రినిరెడ్డి, ఐపీఎస్

వేములవాడ టౌన్, జూలై 1 : వేములవాడ ఏఎస్పీగా శేషాద్రినిరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి శాంతకుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వేములవాడలో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న నాగేంద్ర చారిని బదిలీ చేయగా, రాష్ట్ర వ్యాప్తంగా 8 మంది ఐపీఎస్‌ల బదిలీలో భాగంగా వేములవాడ డివిజన్‌కు 2021 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన శేషాద్రినిరెడ్డిని మొదటిసారి ఏఎస్పీ స్థాయి అధికారిని కేటాయించారు.

తంగళ్లపల్లి ఎంపీడీవోగా లక్ష్మీనారాయణ



ఎంపీడీవోకు పూల మొక్క అందజేస్తున్న ఎంపీపీ

తంగళ్లపల్లి, జులై 1: తంగళ్లపల్లి మండల ప్రజా పరిషత్ ఎంపీడీవోగా కుందరాపు లక్ష్మీనారయణ బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల జిల్లా నుంచి బదిలీపై వచ్చిన లక్ష్మీనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించి ఎంపీపీ పడిగెల మానసను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీపీ పూల మొక్క అందజేసి అభినందించారు. అలాగే ఎంపీవో జోగం రాజుతో పాటు మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోను కలిశారు.

ఇల్లంతకుంట ఎస్సైగా శ్రీకాంత్‌గౌడ్



కదిరె శ్రీకాంత్‌గౌడ్

ఇల్లంతకుంట, జూలై 1: ఎస్సైగా కదిరె శ్రీకాంత్‌గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎస్సైగా పనిచేసిన రాజు గౌడ్ కొమురవెల్లికి బదిలీపై వెళ్లగా కామారెడ్డి జిల్లాలో పనిచేసిన శ్రీకాంత్‌గౌడ్ ఇల్లంతకుంట వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టప్రకారం నడుచుకోవాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

● కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ● ప్రజావాణిలో విన్నపాల వెల్లువ



ప్రజావాణిలో ప్రజల సమస్యలను వింటున్న జిల్లా కలెక్టర్



కలెక్టరేట్‌లో ప్రజావాణిలో అన్‌లైన్ చేసుకుంటున్న ప్రజలు

సిరిసిల్ల కలెక్టరేట్, జూలై 1: తమకు న్యాయం చేయాలంటూ ప్రజావాణిలో ప్రజలు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝాతో పాటు జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌లను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో సమస్యలను చెప్పుకునేందుకు జిల్లా నలుమూల నుంచి ప్రజలు తరలిరావడంతో కలెక్టరేట్ కిటకిటలాడిపోయింది. ప్రజావాణి కేంద్రంలో జిల్లా కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్‌లు పాల్గొని ప్రజల నుంచి 196 ఇందులో రెవెన్యూ శాఖకు 95, చేనేత జౌళిశాఖకు 1, ఎడి సర్వేయర్ 1, విద్యాశాఖ 7, ఉపాధికల్పన శాఖకు 8, అటవీశాఖకు 1, పౌరసరఫరాల శాఖకు 1, జిల్లా వైద్యశాఖకు 6, జిల్లా పంచాయితీ శాఖకు 7,డీఆర్‌డీవోకు 7, జిల్లా సంక్షేమా శాఖకు 1, అర్‌టీసీకి 1, ఎస్సీకార్పొరేషన్‌కు 2, మిషన్ భగీరథకు 1, పంచాయతీరాజ్ శాఖకు 3, డబుల్ బెడ్ రూంలకు 1, ఎల్‌ఎండి1, సెస్ ఎండికి 12, చందుర్తి ఎంపిడీవోకు 1, గంభీరావుపేట ఎంపీడీవోకు 2, కోనరావుపేట ఎంపీడివోకు 1, తంగళ్లపల్లి ఎంపీడీవోకు 1, వేములవాడ ఎంపీడీవోకు 2, సిరిసిల్ల మున్సిపాల్టీకి 19, వేములవాడ మున్సిపాల్టీకి 1, ఎస్‌డీసీకి 7, పోలీస్ శాఖకు 6లతోపాటు మొత్తం 196 ఫిర్యాదు, వినతిపత్రాలు, అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన అర్జీలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగితన పరిష్కారం చూపాలన్నారు.

● మాభూమిని కాపాడాలి

ఎల్లారెడిపేట మండల కేంద్రంలో సర్వేనంబర్ 275/ఎఫ్1లో నాకు ఉన్న 0.32 గుంటల భూమి మా పూర్వీకులనుంచి 60 సంవత్సరాల కిందట కొనుగోలు చేయడం జరిగిందని ఆభూమిలోనే ఉంటూ వ్యవసాయం చేసుకుంటున్నామని అయితే ఆ భూమి మా పేరున పట్టా కానందున ఇటీవల ఆ భూమిని మా పేరు మీద పట్టా చేసుకున్నామని, ఇతరులు అక్రమంగా మా భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు మమ్ములను బెదిరింపులకు గురి చేస్తున్నారని తమను కాపాడాలంటూ పంతంగి దేవలక్ష్మీ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

● చింతల్‌ఠాణా ఆర్‌అండ్‌ఆర్ పట్టా, ప్యాకేజీ అందించాలి

మిడ్‌మానేరు డ్యాంలో ముంపునకు గురైన చింతల్‌ఠాణా గ్రామానికి చెందిన నాకు అర్‌అండ్‌అర్ కాలనీలో పట్టాతోపాటు ప్యాకేజీని అందించి అదుకోవాలని నిర్వసితుడు చొక్కాల కరుణకార్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించాడు.

● సిరిసిల్ల రైతుబజార్‌లో విద్యుత్ సౌకర్యం కల్పించాలి

సిరిసిల్ల పట్టణంలోని మానేరు వాగు పక్కన నిర్మించిన రైతు బజార్‌లో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో కూరగాయలను విక్రయించుకునేందుకు గ్రామాల నుంచి వచ్చే రైతులు చీకట్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని దీనిపై సెస్‌తోపాటు మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎర్రం కొండయ్య, ముత్యరాజు, మల్లయ్య, ప్రసాద్, సురేష్, ప్రసాద్, కనుకయ్య, రాణి, అంజయ్య, చంద్రయ్య, రమేష్‌లు జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యలను విన్నవించి వినతిపత్రం అందజేశారు.

● సిరిసిల్లలో గార్మెంట్ కార్మికులకు ఉపాధిని కల్పించాలి

సిరిసిల్ల పట్టణంలో గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధిలేక మూతపడుతుండడంతో వాటిపై అధాపడిన కార్మికులకు ఉపాధి లేకుండాపోయిందని కార్మికులకు ఉపాధిని కల్పించి అదుకోవాలని జిల్లా గార్మెంట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల రమేష్, జిందం కమలాకర్ సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝాను కలిసి సమస్యలను విన్నవించి వినతిపత్రం అందజేశారు. సిరిసిల్లలోని గార్మెంట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న పురుషులకు కూడా ఉపాధిని కల్పించి ఆదుకోవాలని కోరారు.


అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలతో పాటు అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్ కోరారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం విద్యార్థి సంఘంనాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు మట్టి శ్రీనివాస్, అరవింద్, కోడం వెంకటేష్ పాల్గొన్నారు.

● పెద్దూర్ డబుల్ బెడ్‌రూంల వద్ద సదుపాయాలు కల్పించాలి

పెద్దూర్ శివారులోని రెండవ బైపాస్‌లో నిర్మించిన డబుల్‌బెడ్‌రూంల వద్ద ఎలాంటి సదుపాయాలను కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదారులు కలెక్టరేట్‌కు తరలివచ్చి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాను కలిసి విన్నవించి వినతిపత్రం అందజేశారు. సమస్య పరిష్కరించాలని కోరారు.

బాధితులకు సత్వర న్యాయం చేయడానికే గ్రీవెన్స్ డే : ఎస్పీ



బాధితుల సమస్యలు వింటున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, జూలై 1: బాధితులకు సత్వర న్యాయం చేయడానికే గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 21 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పోలీస్‌స్టేషన్‌ల అధికారులకు ఫోన్‌చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించామన్నారు. భూ తగాదాలు, ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలన్నారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తామన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

సిరిసిల్ల క్రైం: బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లాలో రెండు బృందాలుగా ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేటి నుంచి ఈ నెల 31వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేశామన్నారు. 0నుండి18సంవత్సరాలలోపు తప్పిపోయిన , వివిధ రకాల బాలకార్మికులు వారు కిరాణం షాప్‌లలో , మెకానిక్ షాప్‌లలో, హోటళ్లలో పనిచేస్తూ, రోడ్లపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు లేదా స్టేట్ హోంకు పంపించాలన్నారు. బాలకార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. టోల్ ఫ్రీ నెంబర్స్ 24గంటలు అందుబాటులో ఉంటాయన్నారు.

ముంపు ప్రాంతాలపై చర్యలు చేపట్టాలి



వరద ప్రాంతాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

సిరిసిల్ల, జూలై 1 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల బల్దియా పరిధిలో ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని శ్రీనగర్‌కాలనీ, శాంతినగర్, పద్మనగర్, ప్రాంతాల్లో మున్సిపల్ కమీషనర్ లావణ్యతో కలిసి పరిశీలించారు. పద్మనగర్ ఈటీపీ నుంచి శ్రీనగర్‌కాలనీ, శాంతినగర్ ప్రాంతాల మీదుగా మానేరులో వరద నీరు వేళ్లే స్థలాలను పరిశీలించారు. డీఈ ప్రసాద్, ఎఈ స్వామి, టెక్నికల్ అధికారి వెంకటేష్, టీపీఎస్‌లు వినయ్, నవీన్‌లు ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐఎఫ్‌బీ కార్యకర్తలు

సుభాష్‌నగర్, జూలై 1: ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని చెబుతోందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కార్మికులకు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా జీతాలు రావడం లేదని, ఈ విషయమై అధికారులకు విన్నవించుకున్నా ఎలాంటి ఫలితం లేదన్నారు. తక్షణమే కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కురువెల్లి శంకర్, ప్రశాంత్ కుమార్, బేక్కంటి రమేశ్, బద్రి, కార్మిక సంఘ నాయకులు అరుణ్, కళావతి, శారద, సరళ పాల్గొన్నారు.

నకిలీ ఏజెంట్లపై కేసు నమోదు

ఇబ్రహీంపట్నం, జూలై 1: ముగ్గురు నకిలీ ఏజెంట్లపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన మొగిలి దేవదాస్ అతని స్నేహితుడైన కల్లెడ శ్రీకాంత్, చెర్లకొండపూర్ గ్రామానికి చెందిన అడప రాజేష్ ఉపాధి నిమిత్తం వేరే దేశం వెళ్లేందుకు కరీంనగర్ పట్టణానికి చెందిన గల్ఫ్ ఏజెంట్ ఇండో అరబ్ కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలీ, విలాసాగర్ తిరుపతి, రహీంలను కలిశారు. సదరు వ్యక్తులు వీసా ఇప్పిస్తానని నమ్మబలికి యూరప్ దేశం లిథువేనియా పంపిస్తానని వారి వద్ద నుంచి పది లక్షల ఇరవై వేల రూపాయలు వసూలు చేసి నకిలీ వీసాలు ఇచ్చారు. ఎయిర్ పోర్ట్‌కు వెళ్లిన బాధితులకు అక్కడ అధికారులు అవి నకిలీ విసాలు అని తేల్చి చెప్పడంతో ఏజెంట్లు తమను మోసం చేశారని న్యాయం చేసి తమ డబ్బులు ఇప్పించాలని కోరుతూ మొగిలి దేవదాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహమ్మద్ అలీ, విలాసాగర్ తిరుపతి, రహీంలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వైభవంగా కల్యాణం


కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు-

జగిత్యాల టౌన్, జూలై 1: జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి త్రికూటాలయంలో 9వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి వారల కల్యాణ మహోత్సవ వేడులకను వేద పండితులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక వేదికపై కల్యాణ వేడుకలను నిర్వహించగా మున్సిపల్ ఛైర్ పర్సన్ అడువాల జ్యోతితో పాటు భక్తులు హాజరై ఒడి బియ్యం సమర్పించి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ట్రస్టు సభ్యులు ఉన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చవద్దు

కరీంనగర్ టౌన్, జూలై1: ఆర్థికంగా ఎదిగిన ముదిరాజ్ కులస్తులను బీసీ-ఏ జాబితాలో చేర్చవద్దని తెలంగాణ రజక సంఘం డిమాండ్ చేసింది. సోమవారం నగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో బీసీ ఏ కులాల పరిరక్షణ సమితి జిల్లా సదస్సు జరిగింది. ఈసదస్సుకు ముఖ్యఅతిథిగా రజక సంఘాల వ్యవస్థాపక అధ్యక్షుడు పూసాల సంపత్‌కుమార్ హాజరై మాట్లాడుతూ 2008లో బీసీ ఏలో చేర్చవద్దని కోరుతూ హైకోర్టును ఆశ్రయించగా కోర్టు తప్పుబట్టడంతో ముదిరాజ్‌లు సుప్రీం కోర్టును ఆశ్రయించారని అన్నారు. సుప్రీం కోర్టు కూడా తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు ముత్యాల నర్సింహులు, వనపర్తి శంకర్, చాకలి అయిలమ్మ మనుమరాలు శ్వేత, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గడప శ్రీహరి, కెవల్ సుధాకర్, పైడి కొమురయ్య, వాల్మీకి ఉద్యోగ సంఘం అధ్యక్షుడు ఎన్.గోపాల్, లీగల్ అడ్వయిజర్ లింగంపల్లి నాగరాజు, నెమలి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

శాతవాహన విశ్వవిద్యాలయంలో వన మహోత్సవం


ఎస్‌యూలో మొక్కలు నాటుతున్న రిజిస్ట్రార్

గణేశ్‌నగర్, జూలై 1: శాతవాహన విశ్వవిద్యాలయంలో వన మహోత్సవం కార్యక్రమంను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.ఎన్.రావు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, బిఎన్‌రావు హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ బి.ఎన్.రావు పాల్గొన్నారు. శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.వరప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ మనోహర్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.హరికాంత్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఎస్వి శ్రీరంగప్రసాద్ పాల్గొని విద్యార్థుల చేత మొక్కలు నాటించారు. అలాగే అంతర్జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా బీయన్‌రావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కంచు తిరుపతి, అధ్యాపకులు డాక్టర్ మనోజ్ కుమార్, బండ నరేష్, డాక్టర్ బి పరుశురాములు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకులో అగ్నిప్రమాదం



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

కరీంనగర్ క్రైం, జూలై 1: కరీంనగర్ బస్టాండ్ కాంప్లెక్స్‌లో ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సోమవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. రాత్రి 11 గంటల సమయంలో బ్యాంక్‌లో నుంచి దట్టమైన పొగలు బయటకు రావడంతో స్థానికులు గమనించి అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. కరీంనగర్ ఫైర్ ఆఫీసర్ పరమేశ్వర్ తన సిబ్బంది, ఫైర్ ఇంజన్‌తో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. అయినా మంటలు అదుపులోకి రాలేదు. అగ్ని ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నారు.


బ్యాంకు షట్టర్లు తెరుస్తున్న పోలీసులు

సంక్షేమ హాస్టళ్లలో సీట్ల సంఖ్య పెంచాలి

గణేశ్‌నగర్, జూలై 1: జిల్లా వ్యాప్తంగా ఉన్న స్టూడెంట్ మేనేజ్‌మెంట్ హాస్టళ్లలో సీట్ల సంఖ్యను పెంచాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నంద గణేష్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ హాస్టళ్లలో సరిపడా సీట్లు లేనందున అనేక మంది విద్యార్థులు ఇంటర్, ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా యంత్రాంగం స్పందించి విద్యార్థులకు సరిపడా భవనాలను ఏర్పాటు చేసి సీట్లు పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులను కలుపుకొని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కుమార్, తిరుపతి, మహేష్, గణేష్, నరేష్, నాతోపాటు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వాటర్‌పోలో పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, జూలై 1: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్‌లో ఈనెల 7నుంచి 11వ తేది వరకు జరిగే 50వ జూనియర్ జాతీయ స్థాయి వాటర్‌పోలో పోటీలకు జిల్లాకు చెందిన ఇరువురు క్రీడాకారులు ఎంపికయ్యారు. గత నెల 23న సికింద్రాబాద్‌లో జరిగిన 9వ తెలంగాణ సబ్‌జూనియర్ అంతర్ జిల్లాలో స్విమ్మింగ్ పోటీల్లో విశేషప్రతిభ చాటిన జిల్లా క్రీడాకారులు కంకణాల శ్రీధర్, హాశిక పటేల్‌లు విశేష ప్రతిభ చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని స్విమ్మింగ్ కోచ్ పి చంద్రశేఖర్ తెలిపారు. గతంలో కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో జరిగిన జాతీయపోటీల్లో శ్రీధర్ పాల్గొని ప్రతిభ చాటాడని పేర్కొన్నారు. క్రీడాకారులను జిల్లా యువజన శాఖ అధికారులు వి.శ్రీకాంత్ రెడ్డి, స్విమ్మింగ్ కోచ్ సంపత్‌కుమార్ తదితరులు అభినందించారు.


క్రీడాకారులను అభినందిస్తున్న డీవైఎస్‌వో

కుటుంబ కలహాలతో బాలిక ఆత్మహత్యాయత్నం

చందుర్తి, జూలై 1: కుటుంబ కలహాలతో ఓ బాలిక ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీవాణి (15) 9వ తరగతి చదువుతున్న బాలిక కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం మొదట వేములవాడలోని ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల క్రితం బాలిక తండ్రి లచ్చయ్య మృతి చెందాడు. సంఘటనపై విచారణ జరుగుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

తెరుచుకున్న బాబ్లీ గేట్లు

ఎస్సారెస్పీకి పెరగనున్న ఇన్‌ఫ్లో

జగిత్యాల, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రంలో గోదావరి నదిపై గల బాబ్లీ ప్రాజెక్టు గేట్లు తెరుచుకున్నాయి. సోమవారం బాబ్లీ ప్రాజెక్టు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అధికారుల సమక్షంలో బాబ్లీ ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌లో గోదావరి నదిపై మహారాష్ట్ర సర్కారు నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం జూలై 1వ తేది నుంచి ఎత్తి నీటిని వదిలారు. నాలుగు నెలల పాటు ప్రాజెక్టు గేట్లు తెరుచుకొని ఉంచి వచ్చిన నీరును వచ్చినట్లుగానే దిగువలోకి వదలనుండడంతో రానున్న రోజుల్లో ఎస్సారెస్పీలోకి వరద నీరు వచ్చి చేరనుంది. అక్టోబర్ 28వ తేది వరకు గేట్లను ఎత్తి ఉంచనున్నారు. బాబ్లీ గేట్లు తెరుచుకునే పనులను పరిశీలించడానికి ఎస్సారెస్పీ అధికారుల బృందం మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టును సందర్శించింది. అధికారుల బృందంలో సీడబ్ల్యూసీ ఈఈ వెంకటేశ్వర్లు, పోచంపాడ్ ఎస్ఈ శ్రీనివాస్ గుప్త, ఈఈ చక్ర పాణి, సీడబ్ల్యూసీ ఎస్‌డీఈ సతీష్, నాందేడ్ బాబ్లీ ఈఈ బాన్సోడ్, పోచంపాడ్ ఏఈఈ వంశీ, పలువురు బాబ్లీ డ్యామ్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టు అధికారులు తదితరులున్నారు.


ప్రాజెక్టును సందర్శించిన ఎస్సారెస్పీ అధికారులు


బాబ్లీ గేట్లు ఎత్తడంతో ఎస్సారెస్పీలోకి వస్తున్న వరద నీరు

స్కూల్‌కు వెళ్లేందుకు ఎలక్ట్రిక్ బైక్ ఇవ్వలేదని..
పురుగుల మందు తాగిన విద్యార్థి

చికిత్స పొందుతూ మృతి

కథలాపూర్, జూలై 14 : తాను ఎలక్ట్రిక్ బైక్‌పై స్కూల్ వెళ్తానని అడగడంతో తల్లి మందలించగా గడ్డి మందు తాగిన విద్యార్థి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిన సంఘటన మండలంలోని పోసాని పేటలో జరిగింది. ఎస్సై నవీన్ కథనం ప్రకారం... మారు మణిదీప్ (14) ఓ ప్రైవేట్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదవుతున్నాడు. ప్రతీ రోజూ సైకిల్‌పై వెళ్లే మణిదీప్ గత నెల 26న ఇంట్లో ఉన్న ఎలక్ట్రిక్ బైక్‌పై వెళ్తానని తల్లిని అడగగా అందుకు తల్లి నిరాకరించింది. దీంతో మనస్థాపానికి గురైన మణిదీప్ గడ్డి మందు తాగాడు. దీంతో కడుపు నొప్పిగా ఉందని ఇంట్లో వారికి చెప్పడంతో పరిస్థితి గమనించి కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ సోమవారం మణిదీప్ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. తండ్రి రాజ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.


మణిదీప్ (ఫైల్)

చొప్పదండిలో చోరీ

చొప్పదండి, జూలై 1: చొప్పదండి పట్టణంలో చోరీ జరిగింది. గుర్రం చంద్రకళ తన ఇంటికి తాళం వేసి నాలుగు రోజుల క్రితం తీర్థయాత్రలకు వెళ్లారు. సోమవారం వచ్చి చూసే సరికి ఇంటిలోని బీరువాలు తెరిచి ఉన్నాయి. అందులోని పద్నాలుగు తులాల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయల నగదుతో పాటు ఇతర వస్తువులు చోరీకి గురయ్యాయని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఉపేంద్రచారి తెలిపారు.

రోడ్డు పక్కన షాపులు తొలగించిన సిబ్బంది

నిరసన తెలిపిన షాపుల నిర్వాహకులు


శంకరపట్నంలో నిరసన వ్యక్తం చేస్తున్న షాపుల నిర్వాహకులు

శంకరపట్నం, జూలై 1: మండలంలోని తాడికల్‌లో రోడ్డు అక్రమించి ఉన్న షాపులను గ్రామపంచాయతీ సిబ్బంది సోమవారం తొలగించారు. ఈ సందర్భంగా తాడికల్‌లో కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి స్థలంలో చిరు వ్యాపా రులు షాపులు ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నారు. రోడ్డును అనుకుని షాపులు ఏర్పాటు చేసుకోవడంతో తరుచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రమాదాలు జరుగుతున్నాయి. గ్రామపంచాయతీ సిబ్బంది నిర్వాహకులను పలుమార్లు హెచ్చరించినా షాపులు తొలగించలేదు. సోమవారం గ్రామపంచాయతీ సిబ్బంది రహదారి స్థలంలో ఉన్న షాపులను తొలగించారు. దీంతో షాపు నిర్వాహకులు జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారికి నచ్చజెప్పి నిరసనను విరమింపజేశారు. ఎంపీవో బషీరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి సమ రాజేశ్వర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి

గణేశ్‌నగర్, జూలై 1: బీసీ కార్పొరేషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్‌రాజు కోరారు. గతంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పోస్టులను బీసీ సంక్షేమ అధికారుల ద్వారా భర్తీ చేశారన్నారు. ఇప్పుడు కూడా అలాగే చేసి ప్రత్యేక బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న బీసీ కార్పొరేషన్‌ను యథావిధిగా కొనసాగించాలన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య


మొగిలి మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

పెద్దపల్లి టౌన్, జూలై 1: రైలు కిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘనటన సోమవారం పెద్దపల్లిలో జరిగింది. ముత్తారం మండల కేంద్రానికి చెందిన ఆకుల మొగిలి (45) కొద్ది రోజులుగా మద్యం సేవిస్తూ ఇంట్లో తరుచు గొడవకు దిగేవాడు. ఇదే క్రమంలో మద్యం మత్తులో ఆదివారం ఇంట్లో నుంచి వెళ్లిపోయిన మొగిళి తన సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. సోమవారం కూనారం రైల్వేగేటు వద్ద తెలంగాణ ఎక్స్‌ప్రెస్ రైలు కిందపడి మృతి చెందాడు. మృతుడు మొగిళి భార్య ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసునమోదు చేసుకొని పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

పెద్దపల్లి రూరల్ , జూలై 1 : మండలంలోని కొత్తపల్లి నుంచి పెద్దపల్లి రైల్వే స్టేషన్‌ల మధ్య చీకురాయి రైల్వే పట్టాలపై గుర్తు తెలియని రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో పాటు బ్లూ కలర్ షర్టు, నలుపు రంగు జీన్ ప్యాంట్ ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. ఏమైనా వివరాలు తెలిస్తే 9949304574, 8712658604 నంబర్‌కి కాల్ చేయాలని హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

నలుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 1: గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. చందనాపూర్ గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు ఎస్సై సనత్‌కుమార్ సిబ్బందితో కలసి తనిఖీ చేయగా ఓ ఇంటి వద్ద అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 3,410 స్వాధీనం చేసుకున్నారు. నలుగురు వ్యక్తులపై ఎస్సై సనత్‌కుమార్ కేసు నమోదు చేశారు.

విద్యుత్ ప్రజావాణిలో సమస్యలు తక్షణమే పరిష్కారం

గణేశ్‌నగర్, జూలై 1: విద్యుత్ ప్రజావాణిలో వినియోగదారుల సమస్యలు తక్షణమే పరిష్కారం అవుతాయని ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ తెలిపారు. విద్యుత్తు వినియోగదారుల కోసం టీజీఎస్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం ఆయన వినియోగదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ విద్యుత్తు ప్రజావాణి కార్యక్రమంలో సర్కిల్ ఆఫీసు 3 దరఖాస్తులు, కరీంనగర్ టౌన్ 5 , కరీంనగర్ రూరల్ 2 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ విజయేందర్ రెడ్డి, ఏడీ స్వప్న, వీణ, తదితరులు పాల్గొన్నారు.

కోడెలు, ఆవులను ఉచితంగా పంపిణీ చేయాలి

● రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ● వేములవాడ గోవుల ఉచిత పంపిణీపై సమీక్ష


మాట్లాడుతున్న రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

సిరిసిల్ల, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వేములవాడ గోశాల నుంచి అదనపు కోడెలు, అవులు, ఉచిత పంపిణీకి అర్హు లైన రైతుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించి అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నా రు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో వేములవాడ దేవస్థానం గోవుల ఉచిత పంపిణీపై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెలు, ఆవులు అధికంగా పెరగ డం వల్ల అసక్తి గల అర్హులైన రైతులు ఆలయ గోశాలలు, ప్రైవేటు గోశాలలు, హిందూ మఠాల వారికి అదనపు కోడెలు, అవులను ఉచితంగా పంపిణీ చేయడానికి దరఖాస్తులు అహ్వానిస్తున్నామన్నారు. అర్హులైన వారి నుంచి దరఖాస్తులు రాని పక్షంలో రైతు సంఘాలు, సొసైటీలకు అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు. వేములవాడ దేవస్థానం ఈవోకు దరఖాస్తు చేసుకోవాల ని అన్నారు. వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వంచే ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు.

వేములవాడ దేవస్థానానికి సంవత్సరానికి 2,500 కోడెలు భక్తులు సమర్పిస్తారని దేవాలయం వద్ద 450 నుంచి 500 వరకు కోడెలు నిల్వ ఉంచుకుని మిగిలినవి వివిధ గోశాలకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. తిప్పాపురం గోశాలతో అదనపు షెడ్ల నిర్మాణం, సీసీ ఫ్లోరింగ్, డ్రైనేజీ నిర్మాణం, కోసం దేవాదాయ శాఖ రూ కోటి మంజూరు చేసిందని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అన్నారు. గోశాల నుంచి కోడెలు, ఆవులు పంపిణీ చేసిన తరువాత నిర్వహణ పకడ్బందీగా ఉండాలని జిల్లాలో అధికారులు అకస్మికంగా తనిఖీలు చేస్తారని తెలిపారు. పంపిణీ చేసే ప్రతి కోడె, అవులకు వైద్య పరీక్షలు నిర్వహించి అరోగ్య రిపోర్టులు లబ్ధిదారుడికి, దేవస్థానం, పశు సంవర్ధక శాఖ వద్ద ఉండాలని అన్నారు. పంపిణీ చేసిన పశువులను కూడా పశు సంవర్ధక శాఖ వైద్యులు పరిశీలించడం జరుగు తుందని కోడెలు, అవుల పట్ల నిర్లక్ష్యం వహించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆర్డీవో రాజేశ్వర్, ఈవో వినోద్‌రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కోమురయ్య ఉన్నారు.

యమ ధర్మరాజు ఆలయంలో అభిషేకం


హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ధర్మపురి, జూలై 1: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ శ్రీ యమ ధర్మరాజు ఆలయంలో సోమవారం స్వామి వారలకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భరణి నక్షత్రం సందర్భంగా ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు స్వామి వారికి రుద్రాభిషేకం, ఆయుష్యసూక్తం, యమ సూక్త పూర్వక అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. అపమృత్యు నివారణ కోసం అర్చకులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంతోష్ కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

కరీంనగర్ క్రై, జూలై 1: మానకొండూర్ సమీపంలోని మానేరు వాగు నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కరీంనగర్ టూ టౌన్ పోలీస్‌లు కొత్తగా అమల్లో వచ్చిన భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) ప్రకారం కేసు నమోదు చేసినట్లు కరీంనగర్ టూ టౌన్ సీఐ విజయ్‌కుమార్ తెలిపారు. మానకొండూర్ మండలం శ్రీనివాస్‌నగర్‌కు చెందిన శివరాత్రి కొమురయ్య తన ట్రాక్టర్ ద్వారా మానేరు వాగు నుంచి కరీంనగర్‌లోని ముకరంపురకు తరలిస్తున్న క్రమంలో టూ టౌన్ పోలీస్‌లు తెలంగాణ చౌక్ వద్ద పట్టుకున్నారు. ఈ మేరకు ట్రాక్టర్ డ్రైవర్‌పై కొత్త చట్టం బీఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కమిషనరేట్ వ్యాప్తంగా సోమవారం నుంచి కొత్త చట్టం అమల్లోకి వచ్చింది. కొత్త చట్టం ప్రకారం కమిషనరేట్ వ్యాప్తంగా సోమవారం పదికిపైగా కేసులు నమోదయినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

స్కానింగ్ సెంటర్లలో దోపిడీని అరికట్టాలి

సుభాష్‌నగర్, జూలై 1: జిల్లా కేంద్రంలోన ఉన్న డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ సెంటర్లు వసూలు చేస్తున్న అధిక ఫీజులను తగ్గించి దోపిడీని అరికట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లిఅ యుగేందర్ కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ సెంటర్లు అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ఆర్‌ఎంపీ, పీఎంపీలతో పేరుతో పేషంట్ల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరైన వసతులు, పార్కింగ్ స్థలం, మంచినీటి సౌకర్యం, విశాలమైన గదులు వంటి సౌకర్యాలు కల్పించకుండా అధిక ఫీసులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

లోవోల్టేజీతో విద్యుత్ పరికరాలు దగ్ధం

మల్యాల, జూలై 1: మల్యాల బీసీ కాలనీలో ఆదివారం రాత్రి లోవోల్టేజీతో విద్యుత్ పరికరాలు దగ్ధం అయ్యాయి. కాలనీకి చెందిన పలువురి ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, విద్యుత్ లైట్లు తదితరవి కాలిపోయాయి. లోవోల్టేజీ సమస్య తీర్చాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ఈ మేరకు ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించారు.

పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం


కుంకమ పూజలో పాల్గొన్న భక్తులు

మెట్‌పల్లి, జూలై, 1: పట్టణంలోని బంగారు పెద్దమ్మ తల్లి ఆలయం 14వ వార్షికోత్సలు ఘనంగా జరిగాయి. సోమవారం బంగారు పెద్దమ్మతల్లి ఆభరణాలను వీధుల గుండా ఎదుర్కోలుగా ఆలయానికి కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు భక్తులతో కలిసి నెత్తిన ఎత్తుకొని తీసుకొచ్చారు. అనంతరం ఆలయంలోని అమ్మవారికి, శ్రీవల్లి దేవి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవమూర్తు లకు పంచామృతాలతో అభిషేకాలు చేపట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం లో హోమం, కుంకుమ పూజలు జరిపించారు. అనంతరం భక్తులు ఆలయ సమీపంలోని శ్రీ ఐశ్వర్యలక్ష్మి గోశాలలోని గోమాతలకు మహిళలు, భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి దయవలన వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సార్గం వాడకట్టు సంఘం అధ్యక్షుడు జక్కం బాబు, మఠంవాడ సంఘం అధ్యక్షుడు యామ గణేష్, జక్కం రమేష్, పోచమ్మవాడ సంఘం అధ్యక్షుడు నేమూరి బాలకృష్ణ, జిట్టవేణి నర్సయ్య, రంజిత్, లక్ష్మయ్య, రాజయ్య, సంఘం సభ్యులు, నాయకులు, భక్తులు, పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

సుభాష్‌నగర్, జూలై 1: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేశ్ కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏడు వేల కోట్లకుపైగా స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరి మామిడిపల్లి హెమంత్, కసిరెడ్డి సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి వర్గంలో స్థానం కల్పించాలి

సుభాష్‌నగర్, జూలై 1: కురుమ కులస్తులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కురుమ సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలు క్రరై పావని డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కురుమలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని తెలిపారు. ఆలేరు నియోజకవర్గం నుంచి బీర్ల ఐలయ్య ఎమ్మెల్యేగా గెలిచారని అన్నారు. రాష్ట్రంలో 50 లక్షల కురుమ జనాబాకు ప్రతినిధిగా ఉన్న బీర్ల ఐలయ్యకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షురాలు పెద్ది అనిత, పుల్ల రమ్య, నంద అంజలి, మేకల దేవిక, క్రరై సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను కూల్చేందుకు అధికారుల యత్నం

అడ్డుకున్న నిర్మాణదారులు


పనులను అడ్డుకొని నిరసన తెలుపుతున్న దుస్స అంజనేయులు

కరీంనగర్ రూరల్, జూలై1: కరీంనగర్ రూరల్ మండలం నగునూర్ గ్రామంలో సర్వేనెంబర్ 471 పోచమ్మకుంట గుట్ట ప్రాంతం లో అక్రమ కట్టడాలను కూల్చేం దుకు ఆదివారం రెవెన్యూ అధికారు లు యత్నించగా ఇద్దరు అడ్డుకున్నా రు. కొన్నేళ్లుగా ప్రభుత్వ స్థలంలో కొన్ని కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ సర్వే నెంబర్‌లో వేముండ్ల వెంక టేష్ ఇటీవల ప్రహరీ నిర్మిస్తుండగా గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. మూడు రోజుల కిందట ప్రహరీ కూల్చేందుకు వచ్చిన రెవెన్యూ అధికారులను వారు అడ్డుకున్నారు. సోమవారం ఆర్ఐ రజనీ కాంత్ మోకాపై వెళ్లి పరిశీలించారు. అక్రమంగా నిర్మించిన ప్రహరీని ఎక్స్‌కావేటర్‌తో కూల్చి వేసేందుకు ప్రయత్నించగా వెంకటేష్ పురుగుల మందు డబ్బాతో వచ్చి అడ్డుకున్నాడు.

అలాగే మరో వ్యక్తి దుస్స అంజనేయులు ఎక్స్‌కావేటర్‌ని అడ్డగించి తమ ఇళ్లను కూల్చవద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ స్థలంలోనే 20 నుంచి 30 సంవత్సరాలుగా ఆధీనంలో ఉంచుకున్నామని, గొర్రెల మందలను ఏర్పాటు చేసుకున్నామని వెంకటేష్ తెలిపాడు. కొందరు ఇళ్ల నిర్మాణం చేసుకున్నారని వాటికి కరెంటు మీటర్లు, నల్లలు ఏర్పాటు చేసినప్పటికి గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఓ ప్రజాప్రతినిధి అండతో అక్రమ నిర్మాణాలు జరిపితే పట్టించుకోలేని అధికారులు తమ విషయంలో అభ్యంతరం వ్యక్తం చేయడమేంటని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న అక్రమ నిర్మాణాలన్ని తొలగించి తను నిర్మించిన ప్రహరీని కూల్చాలంటూ పురుగులమందు డబ్బాతో ఒకరు, జేసీబీని అడ్డుకుని మరొకరు వాగ్వాదానికి దిగడంతో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. చివరకు ప్రహరీ కూల్చివేత కార్యక్రమాన్ని నిలిపివేశారు. స్వచ్ఛందంగా ప్రహరీ తొలగించకుంటే వెంకటేష్‌పై చర్యలు తీసుకుంటామని ఆర్ఐ రజనీ కాంత్ హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలు జరిపితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆర్ఐ తెలిపారు.

మద్దతు పలికిన బీజేపీ మండల అధ్యక్షుడు

అక్రమ నిర్మాణాల తొలగింపు విషయంలో బీజేపీ మండల అధ్యక్షుడు అభ్యంతరం వ్యక్తం చేశాడు. గుట్టకు అనుకుని ఉన్న భూములు బండరాళ్ళతో నిరుపయోగంగా ఉండేదని ఇల్లులేని పేదలు కొందరు భూమిని చదను చేసుకున్నారని, మరి కొందరు పశువులకు గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా కబ్జాలో ఉన్న వారికి పట్టాలు, నివేశస్థలాలకు ప్రొసీడింగ్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలోనే వారు 58,59జీవో దరఖాస్తు చేసుకున్నారన్నారు. తహసీల్దార్ వెంటనే స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు.

తల్లిదండ్రులు మందలించారని యువకుడి ఆత్మహత్య


సాయిరాం (ఫైల్)

శంకరపట్నం, జూలై 1: ప్రవర్తన సరిగా లేదని మార్చుకోవాలని తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపం చెందిన ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మండలంలోని కరీంపేటకు చెందిన గుర్రం సాయిరాం (21) ప్రవర్తన బాగోలేదని, మార్చుకోవాలని తల్లిదండ్రులు గుర్రం భాగ్యలక్ష్మి- నాగరాజు మందలించారు. దీంతో మనస్తాపం చెందిన సాయిరాం సోమవారం తెల్లవారుజామున ఇంటి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. సాయిరాం తండ్రి గుర్రం నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు.

వేములవాడలో ఒకరి ఆత్మహత్య


గూడూరి విష్ణు (ఫైల్)

వేములవాడ టౌన్, జూలై 1: వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయ పరిసరాల్లో సోమవారం ఓ వ్యక్తి కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకుని తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌కు చెందిన గూడూరి విష్ణు (36) అనే వ్యక్తి రాజన్న ఆలయ పరిసరాల్లో స్పృహ కోల్పోయి పడి ఉన్నాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు గతంలో నేత కార్మికుడగా, ఆటో డ్రైవర్‌గా పనిచేసి ప్రస్తుతం ఖాళీగానే వుంటున్నాడని తెలిపారు. భార్యతో విడాకులు చేసుకుని ఒంటరి జీవితాన్ని గడుపుతున్నట్లు తెలిపారు. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలిపారు. మృతదేహాన్ని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

రంగపేట పాఠశాలలో చోరీ

సారంగాపూర్, జూలై, 1 : మండలంలోని రంగపేట జడ్పీహెచ్ పాఠశాలలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. హైస్కూల్, ప్రైమరీ, అంగన్‌వాడీ సెంటర్ ఒకే చోట నిర్వహించబడుతాయి. ఆదివారం రాత్రి దుండగులు చొరబడి అంగన్‌వాడీ సెంటర్ తలుపులు పగులగొట్టి కోడిగుడ్లను ధ్వంసం చేపడంతో పాటు, పాఠశాలలో ఉన్న హైమాస్ట్ లైట్లను ఎత్తుకెళ్లారు. స్థానికులు, ఉపాధ్యాయుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.

నేడు సహకార సంఘాల సర్వసభ్య సమావేశం

ఇల్లంతకుంట, జూన్ 1: మండలంలోని ఇల్లంతకుంట, గాలిపెల్లి సహకార సంఘాల ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు మంగళవారం జరుగుతాయని సీఈఓలు చిట్టి రవీందర్‌రెడ్డి, మల్లేశం పేర్కొన్నారు. ప్యాక్స్ చైర్మన్లు తిరుపతి రెడ్డి, అనంతరెడ్డిల అధ్యక్షతన జరిగే సమావేశాలకు జిల్లా సహకార అధికారి బుద్ధ నాయకుడు హాజరవుతున్నందున అన్ని గ్రామాల రైతులు పాల్గొని సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు.

పోడు రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

● ప్రజాసంఘాల నాయకుడు మనోజ్ కుమార్

వీర్నపల్లి, జూలై 1: పోడుభూములు సాగు చేసుకుంటున్న రైతులపై అక్రమ కేసులు ఎత్తివేసి పోడు భూమి సాగు చేసుకునే అవకాశం కల్పించాలని ప్రజాసంఘాల నాయకుడు జాలపల్లి మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. వీర్నపల్లి మండల కేంద్రంలో పోడు రైతులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్రవర్ణ నిరుపేద పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలన్నారు. గతంలో పోడు రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో పోడు రైతులు లచ్చయ్య, రమేష్, ముత్తవ్వ వినోద, పద్మ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ఎల్లారెడ్డిపేట, జూలై 1: అన్నదాతలకు సహకార సంఘం ద్వారా అందిస్తున్న రుణాలను సద్వినియోగపరుచుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట ప్యాక్స్ పరిధిలోని ఎల్లారెడ్డిపేట, నారాయణపూర్, బొప్పాపూర్ గ్రామాల్లోని నలుగురు రైతులకు మంజూరైన రూ.20.80 లక్షల చెక్కులను స్థానిక సంఘ కార్యాలయంలో సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో రాణించేందుకు రుణాలను అందిస్తున్నామని అన్నారు. పంట రుణాలతో పాటు పాడి పరిశ్రమ, కోళ్లు, గొర్రెలు, పట్టుపురుగుల పెంపకం, భూఅభివృద్ధి, ట్రాక్టర్లు, హార్వేస్టర్ల కొనుగోలుకు దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు మరింత సహకారం అందించేందుకు సహకార సంఘం పాటుపడుతుందని కృష్ణారెడ్డి అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, సంఘం కార్యదర్శి కిషోర్‌కుమార్, నాయకులు ప్రదీప్, బ్రహ్మచారి, దేవేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కోనరావుపేట, జూలై 1 : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రోగ్రాం అధికారి డాక్టర్ నయిమా అన్నారు. కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో సోమవారం స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరం కనగర్తిలో డెంగ్యూ జ్వరాలు నమోదు అయ్యాయని అన్నారు. అందుకే ముందస్తుగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని గ్రామాల్లో వైద్య బృందం ఎప్పటికప్పుడు జ్వరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. వైద్య సిబ్బంది హెచ్‌ఈఓ లింగం, మోహన్, సలైలాల్, సరోజన, పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు ఉన్నారు.

గౌడ సంఘం కార్యవర్గం ఎన్నిక

ఎల్లారెడ్డిపేట, జూలై 1: ఎల్లారెడ్డిపేట మండలం పదిర గౌడ సంఘం కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులుగా చెట్కూరి ఆంజనేయులు గౌడ్, జవ్వాజి మహేందర్‌గౌడ్, తాళ్లపల్లి మల్లేశంగౌడ్‌లు ఎన్నికయ్యారు. గౌరవ సలహాదారులుగా చిన్నన్నగౌడ్, రంగాగౌడ్, రాజుగౌడ్, వెంకటస్వామి గౌడ్, సత్యంగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, కర్ణాగౌడ్, చిరంజీవిగౌడ్‌లను ఎన్నుకున్నారు. సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి పాటు పడుతామని పేర్కొన్నారు. సమావేశంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.


జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు



విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులు

సిరిసిల్ల టౌన్, జులై 1: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సోమవారం అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ కిడ్స్ రన్నింగ్ ఎంపిక పోటీలు జరగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు జిల్లా పరిధిలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఎంపిక పోటీల్లో పాల్గొన్నారు. కిడ్స్ అండర్ - 8, 10, 12 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు 50, 100, 300, 400, 600 మీటర్ల పరుగు పందెం ఎంపిక పోటీలను నిర్వహించారు. పోటీలో విజేతలైన విద్యార్థికి ముఖ్య అతిథి డీవైఎస్‌వో అజ్మీరా రాందాస్, వాలీబాల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, ఎస్సై రాంచంద్రంగౌడ్ గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలను చదువులకే పరిమితం చేయకుండా తల్లిదండ్రులు క్రీడల వైపు ప్రోత్సహించాలన్నారు. క్రీడల వల్ల విద్యార్థులు శారీరక, మానసికంగా ధృడంగా ఉంటారన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు కళాశాలలో, ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాముఖ్యత ఉంటుందన్నారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్ మాట్లాడుతూ అథ్లెటిక్స్ జిల్లా స్థాయి కిడ్స్ పరుగు పందెంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన 15 మంది విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం నుంచి ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. ఈ నెల 7న హైదరాబద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో పోటీలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు దివ్య, అశోక్, శ్రీనివాస్, సాయికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలో రాష్ట్రం అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ జనగామ శరత్‌రావు

ముస్తాబాద్, జూలై 1: తెలంగాణ రాష్ట్ర సాధకుడు చరిత్రకారుడు, తెలంగాణ రాష్టానికి శ్రీ రామరక్ష అయిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ఈ సమయంలో ముస్తాబాద్ మండల పరిషత్ అధ్యక్షులుగా, మాజీ జడ్పీటీసీగా పనిచేయడం ఆనందంగా ఉందని ఎంపీపీ జనగామ శరత్‌రావు పేర్కొన్నారు. ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాల యంలో సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శరత్ రావు మాట్లాడుతూ ముస్తాబాద్ మండలంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లో చొరవతో సాగు, తాగు నీరుకు ఢోకా లేదని పేర్కొన్నారు. తమ హయాంలో మల్లన్న సాగర్ ద్వారా అసాధ్యమైన మెట్ట ప్రాంతం, బీడు భూములు సశ్యాశ్యామలంగా మారి రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరింసిందన్నారు. సిరిసిల్ల ప్రాంత వరప్రదాయిని ఎగువమానేరు ప్రాజెక్టు మల్లన్న సాగర్ జలాలతో మండుటెండలో నింపి తాగునీరుకు ఇబ్బంది లేకుండా చేశారన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, మండల కోఆప్షన్ మెంబర్ ఎండీ షాదుల్‌పాష, ఎంపీటీసీలు నాయకులు బాలకిషన్, బొప్ప శ్రీధర్, కంచం మంజుల, స్వేచ్ఛ , భైతీ నవీన్, నర్సింలు, రాంచంద్రారెడ్డి, గుండెల్లి శ్రీనివాస్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

చందుర్తి, జూలై 1: చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బొడ్డు దేవయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. మాజీ సర్పంచ్‌లు చిలుక అంజిబాబు, బాబురావు, మాజీ ఎంపీటీసీ అబ్బగోని రవీందర్ గౌడ్, నాయకులు బొప్ప వెంకన్న, శంకర్, గుడిసె దేవరాజు తదితరులు ఉన్నారు.

ప్రమాదపుటంచున ప్రయాణం

● పెరుగుతున్న ఆటో ప్రమాదాలు ● బస్సు సౌకర్యం లేక ప్రయాణికుల అవస్థలు

ఎల్లారెడ్డిపేట, జూలై 1: సామర్థ్యానికి మించి ప్రయాణికుల తరలింపు.. అతి వేగం.. మద్యం మత్తు.. ప్రయాణికుల ప్రాణాలను తీస్తున్నాయి. డ్రైవర్ల అజాగ్రత్త వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. తీవ్ర గాయాల పాలై అవిటి వారిని చేస్తున్నాయి. ఆటోల వేగంపై సంబంధిత శాఖ అధికారుల కన్ను లేకపోవడంతో ఎల్లారెడ్డిపేట మండలంలో ఆటో ప్రమాదాలు అధికమవుతున్నాయి. రెండు నెలల్లో 20 ఆటో ప్రమాదాలు జరిగి ఒకరు మృతి చెందడంతో పాటు 30 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. గత నెల 30న మండలంలోని రాజన్నపేట గ్రామంలో ఆటో బోల్తా పడి కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన బొడ్డు చంద్రవ్వ మృతి చెందింది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మండల కేంద్రంతో పాటు గొల్లపల్లి, రాజన్నపేట, అల్మాస్‌పూర్, బండలింగంపల్లి, నారాయణపూర్, తిమ్మాపూర్, గుండారం, తదితర గ్రామాలకు రోడ్డు వసతి ఉన్నా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు ప్రైవేటు వాహనాల్లో ప్రయాణిస్తున్నారు. ఒక్కో ఆటోలో సుమారు 15 నుంచి 18 మంది ప్రయాణికులను తరలిస్తున్నారు. మితిమీరిన వేగం, మద్యం మత్తుతో పాటు అధిక సౌండ్ వల్ల ఆటో డ్రైవర్లు తమ వాహనాలతో దూసుకుపోతున్నారు. అదుపు తప్పి బోల్తా పడుతున్నాయి. ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొట్టి ప్రమాదాలకు గురవుతున్నాయి.

ఆర్టీసీ బస్సు వసతి లేక.. ఆటోలే దిక్కు..

బొప్పాపూర్, కోరుట్లపేట, రాజన్నపేట, అల్మాస్‌పూర్, బండలింగంపల్లి, నారాయణపూర్, అక్కపల్లి, దుమాల, తిమ్మాపూర్, గుండారం తదితర గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడపకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలకు ఆటోలే దిక్కవుతున్నాయి. పలుమార్లు తమ గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడిపించాలని కోరుతూ ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండాపోతోంది. ఆటోల్లో సామర్థ్యానికి మించి ప్రయాణీకులను తరలిస్తున్నారు. అతి వేగంగా దూసుకెళుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆటోలపై అధికారులు దృష్టి సారించక పోవడం వల్ల తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఎల్లారెడ్డిపేటలో ఆటోలో ప్రమాదకరంగా ప్రయాణం

సామర్థ్యానికి మించి తీసుకెళ్తే కేసులు

- రమాకాంత్, ఎస్సై, ఎల్లారెడ్డిపేట

సామర్థ్యానికి మించి ప్రయాణీకులను తరలించే ఆటో డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటాం. తనిఖీలను ముమ్మరం చేసి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపితే సీజ్ చేస్తాం. ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించి ప్రమాదాలు జరుగకుండా చూస్తాం.



పట్టు తప్పిందా.. అంతే!

గంభీరావుపేట, జూలై 1: గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రమాదం అంచున విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారు. గంభీరావుపేట నుంచి సిరిసిల్లకు వెళ్తున్న బస్‌లో విద్యార్థులు ఫుట్‌బోర్డుపై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. బస్సులో రద్దీ ఉండటంతో ప్రతిరోజూ ఇలానే ప్రయాణం సాగిస్తున్నారు. ఏమాత్రం పట్టు జారినా అంతే అనే విధంగా ప్రతిరోజూ ఇబ్బందుల మధ్య ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఫుట్‌బోర్డుపై ప్రయాణం చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని

వృద్ధుడికి వినికిడి యంత్రాలు అందించిన కలెక్టర్

సిరిసిల్ల కలెక్టరేట్, జూలై 1: వినికిడి సమస్యతో ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధుడికి కలెక్టర్ చేయూత అందించారు. సిరిసిల్ల పట్టణం నెహ్రూనగర్‌కు చెందిన బూర రవీందర్ వినికిడి సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. సోమవారం కలెక్టరేట్ నిర్వహించిన ప్రజావాణికి వచ్చి సమస్యను కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ అతడికి వినికిడి యంత్రాలు ఇవ్వాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంకు సూచించగా వినికిడి యంత్రాలు అందజేశారు. తన సమస్యను పరిష్కరించిన కలెక్టర్, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్, డీడబ్ల్యూఓకు బూర రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా హీరోజీ

రుద్రంగి, జూలై 1: రుద్రంగి లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా గోడికారి హీరోజీ, కార్యదర్శిగా యాదగిరి, కోశాధికారిగా కొమిరె శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 320జి పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ అనంతుల శివప్రసాద్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ పోతని ప్రవీణ్ కుమార్ జోన్ చైర్మన్ మారం కుమార్, డిస్ట్రిక్ కేబినెట్ మెంబర్ తిపిరెడ్డి వెంకట్‌రెడ్డి, సభ్యులు ఎర్రం గంగనర్సయ్య, గడప రఘుపతిరావు,తీగల శశిధర్, పుట్కపు మహేష్ ఉన్నారు.

వేములవాడలో భక్తుల రద్దీ

రాజన్న దర్శనానికి రెండున్నర గంటల సమయం

వేములవాడ కల్చరల్, జూలై 1: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి క్షేత్రం సోమవారం భక్తజన సందోహంగా మారింది. ఆదివారం రాత్రి రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులు ఆలయ వసతిగదుల్లో విడిది చేశారు. తెల్లవారు జామున కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. ఆయా క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన భక్తులు శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకుని తరించారు. సుమారు రెండున్నర గంటలపాటు క్యూలైన్‌లో నిరీక్షించి కోడెమొక్కు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఈవోలు ప్రతాప నవీన్, బ్రహ్మన్నగారి శ్రీనివాస్, సూపరిండెంట్ సిరిగిరి శ్రీరాములు, తిరుపతిరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రాజన్న భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- ఈవో వినోద్‌రెడ్డి

వేములవాడ కల్చరల్: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టాలని ఆలయ ఈవో వినోద్‌రెడ్డి సూచించారు. రాజన్న ఆలయ ఇన్‌చార్జి ఈవోగా సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయాధికారులు స్వాగతం పలికారు. శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొన్న అనంతరం అర్చకులు ఆశీర్వచనం గావించగా ఏఈవోలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ప్రతాప నవీన్‌లు రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కార్యాలయంలో ఏఈవోలు, సూపరిండెంట్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈవో ఆయన మాట్లాడుతూ నిత్యం వేల సంఖ్యలో రాజన్న ఆలయానికి భక్తులు వస్తుంటారని, భక్తులకు దర్శనం విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవహరించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది విధుల్లో అలసత్వం వహించవద్దని విధులకు సక్రమంగా హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో హరికిషన్, సూపరిండెంట్‌లు నటరాజ్, వరి నర్సయ్య, హరిహరనాథ్, నాగుల మహేష్, ఎడ్ల శివసాయితో పాటు తదితరులు ఉన్నారు.



రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు

వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనది



డీఎంహెచ్‌వోను సన్మానిస్తున్న వైద్యులు



ఎల్లారెడ్డిపేటలో వైద్యుడిని సన్మానిస్తున్న 'సెస్' చైర్మన్ రామారావు

సిరిసిల్ల టౌన్, జూలై 1: వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుమన్ మోహన్‌రావును సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ బీదన్ చంద్రరాయ్ గొప్ప వైద్యులన్నారు. ఆయన అందించిన సేవలకు గుర్తుగా తన జయంతి, వర్ధంతిని పురస్కరించుకొని జులై 1న నేషనల్ డాక్టర్స్ డేను జరుపుకుంటున్నామన్నారు. ప్రైవేటు వైద్యశాలల వైద్యులు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రైవేటు ఆసుపత్రుల అసోసియేన్ అధ్యక్షుడు రమేష్, వైద్యులు జైల్‌సింగ్, మురళీకృష్ణ, రాధాకృష్ణ, మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

● ముస్తాబాద్ : ముస్తాబాద్ మండల కేంద్రంలో డాక్టర్స్ డే దినోత్సవం నిర్వహించారు. స్థానిక బ్రహ్మయ్య పీపుల్స్ హస్పిటల్‌లో డాక్టర్ చింతోజు అశ్విన్, డాక్టర్ చింతోజు శంకర్, డాక్టర్ రాజారాం, డాక్టర్ అర్చన, డాక్టర్ తేజ, డాక్టర్ అఖిల ఆధ్వర్యంలో అలాగే తిరుమల నర్సింగ్‌హోంలో డాక్టర్ చంద్రశేఖర్‌రావు, డాక్టర్ అనురాధ, డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదువుతున్న 120 మంది పేద విద్యార్థులకు డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ చింతోజు శంకర్ నోట్‌బుక్కులు పెన్నులు అందించారు. కష్టపడి చదవాలని తాను ఇదే పాఠశాలలో చదువుకున్న విద్యార్థినని గుర్తు చేశారు. లయన్స్ క్లబ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాజిరెడ్డి, చింతోజు నారాయణ, భిక్షపతి పటేల్, భాస్కర్, లింగం, విజయ్, తుమ్మ రాజేందర్, బుచ్చిరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు హరిబాబు, కార్యదర్శి మహేందర్, జోనల్ చైర్మన్ సత్యానందము గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట: సృష్టిలో కనిపించని దేవుడు ఒకరైతే మన కళ్లముందు ప్రాణాపాయంలో నిండు ప్రాణాలను నిలిపి కనిపించే దేవుళ్లు వైద్యులు అని 'సెస్' చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అశ్విని ఆసుపత్రి నిర్వాహకులు, ప్రముఖ వైద్యుడు సత్యనారాయణస్వామి, వైద్యుడు అభినయ్‌లను వేర్వేరుగా 'సెస్' చైర్మన్ రామారావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పలు పార్టీల నాయకులు, స్థానికులు సన్మానించారు. సీహెచ్‌సీలో సూపరిండెంట్ బాబు, వైద్యులు ప్రదీప్, రఘు, చిరంజీవి, స్రవంతిలను శాలువాలు, పూలమాలతో సత్కరించారు.

●తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండల కేంద్రంలో సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నేషనల్ డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు డాక్టర్స్, పేషంట్స్ వేషధారణలతో పాటు వైద్య పరీక్షలు తదితర అంశాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపాల్ మాధవి, శ్రీలత, సరిత, సందీప్, పద్మశ్రీ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

● వేములవాడ రూరల్: అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సోమవారం హన్మాజిపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దివ్యశ్రీని కాంగ్రెస్ పార్టీ రూరల్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు చేస్తున్న సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో నాయకులు చిలుక ప్రభాకర్, చెన్నాడి జగన్ రెడ్డి, పసుల లక్ష్మీరాజం, ఆశ వర్కర్ గౌతమి పాల్గొన్నారు.

● కోనరావుపేట : కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం జాతీయ వైద్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి వేణుమాధవ్, వైద్యులు కుమారిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రషీద్, జనార్ధన్, నర్సింగ్ సరోజ, సుష్మ, సరిత సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సాగుచేసే భూములకే రైతుభరోసా ఇవ్వాలి

చందుర్తి, జూలై 1 : ప్రభుత్వం రైతుభరోసా కింద అందించే సాయం.. కేవలం సాగుచేసే భూములకు మాత్రమే వర్తింప జేయాలని పలువురు రైతుల తమ అభిప్రాయాలను అధికారులకు తెలిపారు. చందుర్తి, సనుగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతు భరోసా పథకంపై ప్రత్యేక మహాజన సభలు సోమవారం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ మాట్లాడుతూ రైతు భరోసాపై అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమాల్లో చందుర్తి, సనుగుల సింగిల్ విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్ రావు, మండల వ్యవసాయ శాఖ అధికారి దుర్గరాజు, సీఈఓలు గంగారెడ్డి, శ్రీవర్ధన్ పాల్గొన్నారు.

నియామకం



నియామకపత్రం అందిస్తున్న బండ ప్రకాశ్

తంగళ్లపల్లి, జులై 1: తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువత విభాగం జిల్లా అధ్యక్షుడిగా బల్లెపు ప్రశాంత్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పండుగ బాలు ఉత్తర్వులు జారీ చేశారు. తంగళ్లపల్లి మండలానికి చెందిన ప్రశాంత్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాశ్ చేతుల మీదుగా నియమాక పత్రాన్ని అందజేశారు.

నాటకరంగ కళాకారులకు సత్కారం

ఇల్లంతకుంట, జూలై 1: నాటక రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కళాకారులను తెలుగువెలుగు సాహితి వేదిక సత్కరించింది. మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహ్మారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో మహానంది అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని ఆదివారం అందించారు. అవార్డు పొందిన వారిలో ఇల్లంతకుంటకు చెందిన తిప్పారపు స్వామి, లంకోజు చంద్రం, కాసారపు మనోహర్, రేపాక గ్రామానికి చెందిన మొగిలోజు వెంకటాచారి, కమల్ల ఎల్లేష్, ముస్కానిపేట గ్రామానికి చెందిన గుడెల్లి హరీష్, అనంతగిరి గ్రామానికి చెందిన తిప్పారపు అంజయ్యచారి, కల్లెపల్లికి చెందిన అన్నాజి సత్తయ్యలు ఉన్నారు.

4న దొడ్డి కొమురయ్య వర్ధంతి సభ

తంగళ్లపల్లి, జులై 1: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని దొడ్డి కొమురయ్య వర్ధంతి సభ చైర్మన్ జేగ్గాని మల్లేశం యాదవ్, సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణులు పిలుపునిచ్చారు. సోమవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సభ కరపత్రాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ జిల్లాలోని రాజకీయాలకు అతీతంగా వర్ధంతి వేడుకల సన్నాహక కమిటీ ఏర్పాటు చేసుకుని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 4వ తేదీన జిల్లా కేంద్రంలోని వాసవి కల్యాణ మండపంలో నిర్వహించే సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు గోగు మల్లేశం, కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వీరవేని మల్లేశం, యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి, మండల గౌరవ అధ్యక్షుడు బండి దేవేందర్, జిల్లా నాయకులు బొబ్బల మల్లేశం తోట్ల రాములు, సిపిఐ జిల్లా నాయకులు సోమ నాగరాజు, నాయకులు ఆరుకుటు మల్లేశం, ఎగుర్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



వేములవాడలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు



కోనరావుపేటలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు



తంగళ్లపల్లిలో వర్ధంతి సభ కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

● వేములవాడ టౌన్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజా గొంతుకగా నిలిచి సబ్బండ వర్గాల గొంతుకగా నిలిచింది దొడ్డి కొమురయ్య అని తెలంగాణ జనసమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు బొజ్జ కనుకయ్య అన్నారు. వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిసభను విజయవంతం చేయాలని కరపత్రాలను జడ్పీటీసీ నాగం కుమార్, ఎంపీపీ బండ మల్లేశం యాదవ్‌లతో కలిసి ఆవిష్కరించారు. రైతాంగ పోరాటంలో తన ప్రాణాలను కూడా లెక్క చేయకుండా దొడ్డి కొమురయ్య రజాకార్ల బుల్లెట్‌కు బెదరకుండా రైతాంగ పోరాటానికి ఊపిరిలూదాడని జడ్పీటీసీ నాగం కుమార్ అన్నారు. కరపత్రం ఆవిష్కరణలో సంఘ స్వామి యాదవ్, సీపీఐ నాయకులు గుంటి వేణు, కడారి రాములు ఉన్నారు.

● కోనరావుపేట: దొడ్డి కొమురయ్య వర్ధంతిని విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి చంద్రశేఖర్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకల కరపత్రాలను సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు.